సాంఘిక శాస్త్రం 9వ తరగతి



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలు: రెండు జతల యూనిఫారాలు, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం

మధ్యాహ్న భోజనం	బియ్యం	పప్పులు	కూరలు	నూనెలు	ఇతరములు (గ్రుడ్లు,అరటిపండ్లు మొ॥వి)
ప్రాథమిక స్థాయి	100 గ్రా	30 గ్రా	75 గ్రా	5 గ్రా	వారానికి రెండు సార్లు
ప్రాథమికోన్నత స్థాయి	150 గ్రా	30 గ్రా	75 గ్రా	7.5 గ్రా	వారానికి రెండు సార్లు

పాఠశాల సంబంధిత ఫిర్యాదుల టోల్ ఫ్రీ నెంబరు 1800 4253 525
బాలల హక్కుల టోల్ ఫ్రీ నెంబరు 1098
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం టోల్ ఫ్రీ నెంబరు 040-23231972, 040-23231194

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ,
హైదరాబాదు

సాంఘిక శాస్త్రం 9వ తరగతి

సాంఘిక శాస్త్రం

9వ తరగతి

F



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ,
హైదరాబాదు

© SCERT not to be republished

మన జాతీయ జెండా

భారత జాతీయ జెండా ఈ దేశానికి, దేశ ప్రజలకు ప్రతీక. మనది మూడు రంగుల జెండా. ఒకే వెడల్పు ఉన్న మూడు దీర్ఘ చతురస్రాలతో ఈ జెండా రూపొందింది. పైనున్న భాగంలో కాషాయ రంగు, కింద దాంట్లో ఆకుపచ్చ రంగు ఉంటుంది. మధ్య భాగం తెల్లగా ఉండి దాని మధ్యలో అశోక చక్రం ఉంటుంది. 24 ఆకులతో ఈ అశోక చక్రం నీలంరంగులో ఉంటుంది. అశోక చక్రం జెండాకు ఇరువైపులా తెలుపు భాగం మధ్యలో కనపడుతుంది. జెండా మొత్తం దీర్ఘ చతురస్రాకారంలో ఉంటుంది, దీని పొడవు, వెడల్పు (ఎత్తు) 3:2 నిష్పత్తిలో ఉంటాయి.

జాతీయ జెండాను ఆమోదించిన రాజ్యాంగ సభలో డా॥ ఎస్. రాధాకృష్ణన్ దాని గురించి ఇలా వివరించాడు: "కాషాయ రంగు త్యాగాన్ని, నిరపేక్షతను సూచిస్తుంది. మధ్యలో ఉన్న తెలుపు కాంతి, మన ప్రవర్తనకు మార్గదర్శక సత్యపథంగా ఉంటుంది. హరితం నేలతోటి, ఇతర జీవకోటి సమస్తం ఆధారపడిన మొక్కలతోగల మన సంబంధాన్ని సూచిస్తుంది. అశోక చక్రం ధర్మానికి చిహ్నం. ఈ జెండా కింద పనిచేసే వాళ్లను సత్యం, ధర్మం, రుజువర్తన వంటి సూత్రాలు నడపాలి. చక్రం కదలికను కూడా సూచిస్తుంది. కదలికలో జీవం ఉంది. భారతదేశం ముందుకు కదలాలి."

సరిగా చేసినంతవరకు సాధారణ ప్రజలు, ప్రైవేటు సంస్థలు, విద్యాసంస్థలు వంటివి జాతీయ జెండాను ప్రదర్శించవచ్చు. భారతదేశ నియమావళిలో పొందుపరిచిన విధంగా జెండా గౌరవం, హోదాలకు భంగం కలిగించకుండా అన్ని పండగలు, ఉత్సవాలు, ఇతర సందర్భాలలో సైతం దేశంలో ఎవరైనా భారతీయ జెండాను ఎగురవేయవచ్చు, ప్రదర్శించవచ్చు.

జాతీయ జెండాని ఏదైనా ప్రజా భవనం మీద ఎగురవేసే సంప్రదాయం ఉన్నప్పుడు దానిని ఆదివారం, సెలవు రోజులతో సహా అన్ని రోజులలో, నియమావళిలో పేర్కొన్న కొన్ని మినహాయింపులను తప్పించి, భవనం మీద ఎగురవేయవచ్చు.వాతావరణ పరిస్థితులతో సంబంధం లేకుండా సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఎగురవేయవచ్చు. ఇటువంటి భవనాల మీద కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే జెండాను రాత్రివేళల్లో కూడా ఎగురవేయవచ్చు.

ప్రభుత్వ/ సైనిక/ కేంద్ర పారామిలటరీ దళాల అంత్యక్రియలలో తప్పించి జెండాని ఏ రూపంగానైనా ఆచ్ఛాదన వస్త్రంగా ఉపయోగించకూడదు. ఇటువంటి సందర్భాలలో కూడా జెండాని సమాధిలోకి దించకూడదు లేదా చితిమీద కాల్చకూడదు. ఒక వాహనం, పడవ, రైలు పైన, పక్కన, ముందు, వెనకాల జెండాని కట్టకూడదు. అది మురికి అయ్యే, లేదా పాడయ్యే విధంగా ఉపయోగించకూడదు, భద్రపరచకూడదు. జెండా మురికి అయినా, పాడైపోయినా దానిని పక్కన పడెయ్యకూడదు, నిర్లక్ష్యంగా పారవేయకూడదు, ఎవరూ చూడకుండా పూర్తిగా కాల్చటం ద్వారా దానిని నిర్మూలించాలి. జెండాను భవనాన్ని కప్పటానికి ఉపయోగించకూడదు. దానిని ఏకరూప దుస్తులుగానూ, దుస్తులుగానూ ఉపయోగించవచ్చు కానీ దానిని లోదుస్తులకు, నడుముకిందగా ఉండే దుస్తులకు ఉపయోగించకూడదు. గలీబులు, రుమాళ్లవంటి వాటిమీద జెండాను ముద్రించకూడదు, ఎంబ్రాయిడరీ చేయకూడదు. జెండాపై ఎటువంటి అక్షరాలు ముద్రించకూడదు. ఏ రకమైన ప్రకటనలోనూ జెండాను ఉపయోగించకూడదు. జాతీయ జెండాను అగౌరవపరచటం, లేదా అవమానపరచటం శిక్షార్హమైన నేరం.

ఒకే జెండా కర్రపై మరొక జెండాతో కలిపి జాతీయ జెండాను ఎగరవేయకూడదు. వేరు వేరు జెండాలకు వేరు వేరు జెండా కర్రలు ఉండాలి. జెండా కర్రకు తెలుపు రంగు మాత్రమే వేయాలి. విదేశీ అధికారులు ఎవరైనా ప్రభుత్వం ఇచ్చిన వాహనంలో ప్రయాణిస్తున్నప్పుడు వాహనం కుడివైపున జాతీయ జెండా, ఎడమవైపున ఆ దేశపు జెండా ఉండాలి.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి చనిపోయినప్పుడు దేశమంతటా జెండాని సగానికి దించాలి.

మన మూడురంగుల జెండా సగౌరవంగా ఎగరటానికి గడిచిన అయిదు దశాబ్దాలలో సైనిక దళాలతో సహా ఎంతో మంది తమ ప్రాణాలను అర్పించారు. మనం జాతీయ జెండాకు వందనం చేసి, గౌరవించాలి.

©SCERT
be republished



భారతీయ రిజర్వు బ్యాంకు

మీ బ్యాంకు నోటు గురించి తెలుసుకోండి

భద్రతాంశములు (1)

వాటర్ మార్కు

ఈ విభాగంలో కనిపించే మహాత్మగాంధీ బొమ్మ, నలువైపులా వివిధ కోణాలలో గీయబడి ఉన్న గీతలు, నోటు అంకెను సూచిస్తున్న ఎలక్ట్రోటైపు గుర్తులు, లైటుకెదురుగా పెట్టి చూస్తే మరింత చక్కగా చూడవచ్చు.

భద్రతాంశములు (2)

చక్కగా, ఉబ్బెత్తుగా ఉండే ముద్రణ

నోటుపై మహాత్మగాంధీ బొమ్మ, భారతీయ రిజర్వు బ్యాంక్ సీలు, గ్యారంటీ మరియు వాగ్దానపు అంశములు, ఎడంవైపు అశోక స్థంభం చిహ్నం, ఆర్.బి.ఐ. గవర్నర్‌గారి సంతకం ఉబ్బెత్తుగా ముద్రించబడి, చేతితో తాకి గుర్తించేలా ఉంటాయి.

భద్రతాంశములు (3)

కంటికి రెండురకాల రంగులలో కనిపించే సిరా (ఆప్టికల్లీ వేరియబుల్ ఇంక్)

రూ. 500 మరియు రూ. 1000 నోట్లలో 500 మరియు 1000 సంఖ్యలు ఆప్టికల్లీ వేరియబుల్ అంటే రంగు మారు సిరాతో ముద్రించబడ్డాయి. ఈ సంఖ్యలు నోటును సమతలంగా ఉంచినపుడు ఆకుపచ్చగా ఉండి, నోట్లను ఒక కోణంలో చూచిన నీలిరంగులోకి మారును.

భద్రతాంశములు (4)

రిజిస్టరు ద్వారా గమనించండి

100, 500, 1000 రూపాయల నోట్లలో అయా అంకెలు సగ భాగం నోటు ముందువైపు మరో సగ భాగం నోటు వెనుక వైపు ఒకే చోట ముద్రించబడి ఉంటాయి. ఇలా ఉండటం వల్ల లైటుకెదురుగా పెట్టి చూసినపుడు రెండు వైపుల ఉన్న అంకెలు వ్యత్యాసం లేకుండా ఒక్కటి లాగే కనిపిస్తుంది.

భద్రతాంశములు (5)

భద్రతా కవచంలా ఉండే మెరుపు దారం

100, 500, 1000 రూపాయల నోట్లలో పాక్షికంగా బయటకి కనిపిస్తూ /కనిపించని భద్రతా దారం ఉంటుంది. లైటుకెదురుగా ఉంచి చూచినపుడు ఒకే గీతగా అది కనిపిస్తుంది 100, 500 నోట్లలోని భద్రతా దారంపై దేవనాగరి లిపిలో 'భారత్' అని, ఆర్.బి.ఐ. అని ఆంగ్లములో ఒకదాని తరువాత ఒకటి కనిపిస్తాయి. 1000 రూపాయల నోటులోని భద్రతా దారముపై దేవనాగరి లిపిలో 'భారత్', '1000' మరియు ఆంగ్లములో ఆర్‌బిఐ కనిపిస్తాయి.